ఆంధ్రపత్రిక.

The Andhra Patrika, Madras. | Regd No. 1118. Vol 33 WEDNESDAY 9th October 1946 No. 160 | వెల ఒకఅణా | Founder: K.Nageswara Rao.

మర్ఫీ రేడియోలు

ఇతరజిల్లా మర్ఫీరేడియో ఏజెంట్లు గుంటూరుజిల్లాలో మర్ఫీరేడియోలు అమ్ముతున్నారు. వారామాటలు నమ్మి, వారి వద్ద మర్ఫీరేడియోలు కొనినట్రమకు లోనవుదురని మనవి చేయుచున్నాము.

యల్. కె. వి. నాథం అండ్ కో,
గుంటూరుజిల్లా ఏకైక ప్రతినిధులు:
విక్టరీ స్టోర్సు, గుంటూరు.

కాంగ్రెస్ షరతులకు లొంబడి కేంద్రప్రభుత్వంలో చేర లీగ్ నిర్ణయం

జిన్నా - నెహ్రూ సంప్రతింపులఫలితం

లీగేతర ముస్లిండంటానికి లీగ్ అధ్యక్షుని అంగీకారం

ప్రధానవిషయాలన్నింటిపైనా సమాధానం కుదిరినట్లు ఢిల్లీవర్గాలసూచన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, అక్టోబరు 7: భోపాల్ నవాబుగారి కృషి ఫలించింది. కాంగ్రెస్-లీగ్ ప్రతిష్టంభనం పరిష్కారమైంది. ఒకటి రెండు స్వల్పవిషయాలను వదలివేస్తే, ప్రధాన విషయా లన్నింటిమీదా జిన్నా' జవహరలాల్‌గార్లు ఒక సమాధానానికి వచ్చినారు.

కొద్దిరోజులలోనే ముస్లింలీగ్ ప్రతినిధులు కేంద్రమంత్రివర్గములో చేరుతారు. అందుకు పూర్వం నెహ్రూ, జిన్నాలిద్దరూచేరి ఒక ప్రకటన చేస్తారు. ప్రకటన ముసాయిదాను గాంధిజీ సహాయంతో కాంగ్రెస్ అగ్రనాయకులు తయారుచేసి సిద్ధంగా వుంచారు. అక్కడక్కడ ఏమైనా మార్పులు అవసరం అయ్యేపక్షంలో జిన్నా, నెహ్రూలు చేస్తారు.

గాంధిజీ నేటి ప్రార్థనసభకు పంపిన సందేశాన్నిబట్టికూడా కాంగ్రెస్-లీగ్ ఒడంబడిక కుదిరినట్లే భావింపవచ్చు.

ఇవాళ సాయంకాలము భోపాలు నవాబు బసలో జిన్నా - నెహ్రూ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది.

ఈ సమావేశానికి పూర్వం భోపాల్ నవాబుగారు జిన్నాను కలుసుకొని, ఆతరువాత గాంధిజీని చూచారు.

జిన్నా, జవహరలాల్, సమావేశం ఉభయులూ తృప్తికరంగా సాగినట్లు తెలుస్తున్నది. జిన్నాగారి వైఖరిలో పెద్ద మార్పు వచ్చినట్లు నెహ్రూ అభిప్రాయపడినానట్లనీ, అందువల్ల సమాధానం కుదరడం చాలా తేలిక అయిందనీ నెహ్రూ సన్నిహితుల ద్వారా తెలుస్తున్నది.

బొంబాయి, కలకత్తాలర కపాతంత్రీవృథా కాలేదనీ, నాయకులు ఇద్దరూ ఈ విషాద సంఘటనల ఒక్క సారి సింహావలోకనం చేసి నిట్టూర్చి ఇలాంటి విషాదచరిత్ర పునరావృత్తం కారాదని దీక్ష పూనారనీ విషయజ్ఞుల ద్వారా తెలుస్తున్నది.

జిన్నాగారు మొట్టమొదటి దఫాగా భారతదేశం భవిష్యత్తు గురించి, సామ్యపారుని క్షేమంగురించి ఆందోళన కనబరచినాడట. తాత్కాలిక ప్రభుత్వములో ప్రత్యేక శ్రద్ధాసక్తుల సేమీ కనబరచలేదట. సంకుచిత మత దృష్టి దృక్పథాన్ని వదలివేసి యావద్భారతదృష్టితో సమస్యల చర్చించెనట.

ఈ నూతన వైఖరి పండిట్ నెహ్రూకు సంతోషకారణమైంది. వివరాలకు వచ్చేసరికి సమాధానం కుదరడానికి ఎక్కువ సేపు పట్టలేదు. అంతకష్టముగానూలేదు.

కాంగ్రెస్ తన ఇష్టంవచ్చినవారిని కేంద్ర మంత్రివర్గానికి నూచింపవచ్చు అనే సూత్రాన్ని లీగ్ నాయకుడు అంగీకరించినాడు. లీగేతర ముస్లింను చేర్చడానికి వీలులేదు అనే మొండివాదనను వీరు ఉపసంహరించుకున్నారు.

మతవిషయిక వీటోగురించి కూడా ఇలాంటి సమాధానానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

మంత్రివర్గ ఉపాధ్యక్షుల విషయంలో కూడా వీరు ఒక సమాధానానికి రాకలిగారు. జిన్నాగారు మంత్రివర్గంలో చేరదలచుకోలేదు. ప్రస్తుతపు ఏర్పాట్లను మార్చివేయడం గురించి కూడా జిన్నాగారు అంతపట్టుదలగా లేరనే తెలుస్తున్నది. కనుక నెహ్రూగారే మంత్రివర్గ ఉపాధ్యక్షుడుగా వుంటారు.

ఎటార్నీ పూర్తిసమాధానం కుదరంది మంత్రివర్గం జాయింటు బాధ్యత విషయంలోనే. సంకీర్ణ మంత్రివర్గం ఉంటే జాయింటు బాధ్యత ఉండితీరాలని నెహ్రూ వాదించాడట. మంత్రులు స్వయంగా నిర్ణయాలు చేయడానికిముందు జాయింటు సమాలోచనలు జరుగవచ్చునని జిన్నాగారు అభిప్రాయపడుతూ ఉన్నారు. అంచేత మంత్రివర్గం జాయింటు బా

(4-వ పేజీ చూడుడు)



అమెరికా యంత్రములను కొనుటకు ప్రత్యేక సదుపాయాలు

సామ్రాజ్య డాలరునిధి పుట్టుపూర్వోత్తరాల వివరిస్తూ కేంద్రప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 7: సామ్రాజ్య డాలరునిధికి భారతదేశ విరాళాల సమీక్షిస్తూ కేంద్రప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. స్టెర్లింగ్ ప్రాంతంనుండి ఇతర ప్రాంతాల నుండి దిగుమతుల విషయంలో తామనుసరింపదలచిన విధానాన్నికూడా ప్రభుత్వం వారీప్రకటనలో వివరించారు.

భారతపరిశ్రమాభివృద్ధికి ఇతర దేశాల ద్రవ్యం లేకపోవడం ఒక అంతరాయం కాదని తామభిప్రాయపడుతున్నట్లు ప్రభుత్వంవారు తెలియజేసినారు.

ఇండియా డాలరు వినియోగంగురించి, డాలరునిధి, సామ్రాజ్యడాలరు పూలు గురించి కొన్ని అపోహలున్నవంటూ వాటిని తొలగించడానికి తామీ ప్రకటన చేస్తున్నామన్నారు.

యుద్ధానికి పూర్వం 'స్టెర్లింగ్ బ్లాకు' దేశాలు అన్నీ తమ విదేశీద్రవ్యాన్ని స్టర్లింగ్ రూపంలో లండన్‌లో ఉంచుకోవడం ఆచారమైంది. ఆ రోజుల్లో స్టెర్లింగ్‌ను తేలిగ్గా ఏనాణెంలోకి పడితే ఆ నాణెంలోకి మార్చడానికి వీలు ఉండేది.

యుద్ధం ప్రారంభం కావడంతో కొన్ని ఇబ్బందులు ఏర్పడినవి. వెనక టంటిటి ధారాళంగా స్టెర్లింగును ఇతర నాణెముల

(4-వ పేజీ చూడుడు.)

పారిస్‌కు మాలటాఫ్ పునరాగమనం

రష్యా విదేశాంగమంత్రి వి. మాలటాఫ్ సోమవారం మాస్కోనుంచి పారిస్‌కు తిరిగివచ్చారు. మాస్కోలో ఉండగా వీరు జనరలిస్సిమో స్టాలిన్‌తోనూ, ఇతర సోవియట్ నాయకులతోనూ సంప్రతించినట్లు రాయిటర్ పారిస్ విలేఖరి తెలుపుతున్నాడు.

అమెరికా నుండి బ్రిటనుకు ఆటంబాంబులరవాణా

వాషింగ్టను, అక్టోబరు 6: సుప్రసిద్ధ పత్రికారచయిత డ్రూ పియర్సన్ నేటి రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, అమెరికా ఈమధ్య బ్రిటనుకు కొన్ని ఆటంబాంబులను రవాణా చేసిందనీ, ఇవి ఉత్తర ఇంగ్లండులో నిలవచేయబడుతున్నవనీ ప్రకటించాడు. ముందు ముందు అంతర్జాతీయంగా ఏదైనా ప్రమాదావస్థ ఏర్పడితే దానిని తక్షణమే ఎదుర్కొనందులకై, అమెరికా ఈవిధంగా ఆటంబాంబులను నిలవచేయిస్తున్నదని యితడు చెప్పాడు.

అమెరికా యుద్ధశాఖవారు, డ్రూపియర్సన్‌చేసిన ఈ ప్రసంగమును గురించి తక్షణమే వ్యాఖ్యానం చేయడానికి నిరాకరించారు; సోమవారం నాడు అధికారిత్యా ఒక ప్రకటన వెలువడవచ్చునని అన్నారు. రేడియో ప్రసంగం అయిన తరువాత డ్రూపియర్సన్ ఇలా అన్నాడు: "ఆటంబాంబులను తయారుచేయడంలో అమెరికాతో పాటు ఇంగ్లండు కూడా పూర్వంనుంచీ పాల్గొంటున్నప్పటికీ,

(4-వ పేజీ చూడుడు)

పునర్నిర్మిత కేంద్రప్రభుత్వంలో రాజేంద్రప్రసాద్ గారు ఉండరా?

కాంగ్రెస్‌అధ్యక్షులుగా ఎన్నిక కావచ్చును

న్యూఢిల్లీ, అక్టోబరు 7: కాంగ్రెస్ అధ్యక్షపదవికిపోటీచేయు మౌలానా అబుల్ కలమ్ ఆజదు యిష్టపడకున్నాడని తన నామినేషనును ఆయన ఉపసంహరించుకొన్నట్లు కాలక్రమేణ ప్రకటన జరుగునని కాంగ్రెస్ మహానాయకులకు సన్నిహితులను వారిద్వారా యునైటెడ్ ప్రెస్ వారికి తెలియుచున్నది.

రాజకీయ పరిస్థితులలో జరిగిన పరివర్తనలమూలమున రాబోవు కాంగ్రెస్ అధ్యక్షు ఎన్నికకు నూతన ప్రాముఖ్యము కలుగుచున్నదని ఈఎన్నిక కాంగ్రెస్-లీగురాయబాటల ఫలితముపై ఆధారపడియుండునని గూడ తెలియుచున్నది. 5గురు సభ్యులతో ముస్లిమ్‌లీగు తాత్కాలిక భారత ప్రభుత్వములో ప్రవేశించుట దాదాపు నిశ్చయమగుటచేత వారిని చేర్చుకొను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు శ్రద్ధగా విచారించుచున్నారని తెలియుచున్నది. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వములో ఆసఫాలీగాక నలుగురు ముస్లిమ్ సభ్యులను మాత్రమే తావున్నది. తమ కోటాలో ముస్లిమ్‌లీగులో చేరియుండని ఒక మహమ్మదీయుని నామినేటుచేయు అధికారమును అతికష్టముపై కాంగ్రెసువారు సాధించియుండుటచే ఆసఫాలీని తొలగించు ప్రమేయము వుండదు. కనుక సవర్ణ హిందూ కాంగ్రెసు సభ్యులలో నొకరిని తొలగించి, ఆతనిస్థానే లీగువారు నియోజించు సభ్యుని నియమింపవలసియున్నది. అభిజ్ఞులను కాంగ్రెసు వర్గముల సంభాషణలను బట్టి డాక్టరు రాజేంద్రప్రసాదు తాత్కాలిక ప్రభుత్వము నుండి విరమించవచ్చునని తెలియుచున్నది. ఇట్టి సందర్భమున డా॥ రాజేంద్రప్రసాదు కాంగ్రెసు అధ్యక్షుడగుట సుకరమగుటయేగాక కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో పోటీచేయవలదని ఆచార్యకృపాలనీ ప్రోత్సహించు అవకాశము కలదు. డా॥రాజేంద్రప్రసాద్ కాంగ్రెసు అధ్యక్షుడుగా నున్నయెడల రాబోవు డిసెంబరు 9 తేదీన ప్రజాప్రతినిధి పరిషత్తు సభ సమావేశమైనప్పుడు ఆయనను దానికి స్థిరమైన అధ్యక్షునిగా గూడ యెన్నుకొను అవకాశము వుండునని ఈ వర్గములవారు తలచుచున్నారు.

రాజేంద్రప్రసాదు దక్షిణాది పర్యటనం వాయిదా

కేంద్రప్రభుత్వ ఆహారశాఖాసభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారు 9-వతేదీన మద్రాసుకు ప్రయాణం కావలసిఉన్నది. కాని ప్రస్తుతానికి వారు దక్షిణాదిపర్యటనాన్ని విరమించినట్లు తెలుస్తున్నది. బుధవారం, వెనకటి కార్యక్రమం ప్రకారం, మద్రాసుకు బయలుదేరడం లేదు.

కేంద్రశాసనసభకు అసఫ్ ఆలీస్థానే దేశబంధుగుప్తా

కేంద్రప్రభుత్వంలో చేరినందున అసఫ్ ఆలీ తనశాసనసభాసభ్యత్వానికి రాజీనామా ఇవ్వవలసివచ్చింది. వారిస్థానే కాంగ్రెస్ అభ్యర్థిగా దేశబంధు గుప్తాగారు 7 తేదీ నామినేషను దాఖలుచేసినారు. మరెవ్వరూ పోటీచేయడంలేదు.

పెద్దతిప్ప సముద్రంలో ప్లేగువ్యాధి వ్యాప్తి

11 మంది మరణం

మదనపల్లి, అక్టోబర్ 7: పెద్దతిప్ప సముద్రం గ్రామంలో ప్లేగు తీవ్రరూపాన్ని దాలస్తూవుందని తుణతుణానికి రిపోర్టులు వస్తున్నాయి. ఇప్పటికి 17 మందికి సోకి 11 మంది చనిపోయారని తెలిసింది. వ్యాధి సోకినవారిని కొందరిని మదనపల్లి గవర్నమెంటు ఆస్పత్రిలోనూ, ఘోషా ఆస్పత్రిలోను చేరుస్తున్నారని తెలిసింది. పెద్దతిప్ప సముద్రం వాండ్లు తండోప తండాలుగా యీ వూరికి వచ్చి పడుతున్నారు. ఈ వూళ్లోనూ యెలక పడిందని అన్నారు గాని పరీక్షించే లోపల దాన్ని కొట్టేశారని శానిటరీ ఇన్‌స్పెక్టర్ అన్నారు.

(స్వ. వి.)

ప్రకాశం, రామమూర్తి గార్లకు డాక్టరు బిరుదు

ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు తీర్మానం

మద్రాసు ప్రభుత్వ ప్రధాన మంత్రి ప్రకాశంపంతులుగారికీ, ప్రధానకార్యదర్శి సర్ ఎస్. వి. రామమూర్తిగారికీ గౌరవ డిలిట్ బిరుదును ఇవ్వడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం సిండికేట్ తీర్మానించింది. ఆ తీర్మానాన్ని విశ్వవిద్యాలయ ఛాన్సెలర్ ఆమోదించారు. డిసెంబరు 14 న జరుగు స్నాతకసభలో ఈబిరుద ప్రదానం జరుగుతుంది.

మద్యనిషేధ చట్టంక్రింద చిత్తూరు జిల్లాలో శిక్షలు

గంజాయిమొక్కల పెంచుతున్న రైతుఅరెస్టు

మదనపల్లి, అక్టోబర్ 8: మద్యనిషేధ చట్టం అమలు అయినతర్వాత, ఆ చట్టాన్ననుసరించి మొట్టమొదటి శిక్ష ఈ తాలూకాలోని విసనకర్రవాండ్లపల్లి వాస్తవ్యుడైన వెంకట్రమణ అనే అతనికి విధించబడింది. అక్రమంగా సారాబట్టీ నడుపుతున్న నేరానికిగాను మదనపల్లి సబ్ మేజస్ట్రేటు ఎస్. సంజీవరావుగారు ఇతనికి 6 మాసాలు కఠినశిక్ష విధించారు. రివకరాలను స్వాధీనపర్చుకొన్నారు.

ఈ మేజస్ట్రేటే ఇల్లాంటిదే ఇంకొక కేసు విచారిస్తున్నారు.

పలమనేరు పోలీసువారు, కొర్రెల ఇద్దగ్రామంలో గంజాయి మొక్కలను పెంచుతున్న ఒక వ్యక్తిని అరెస్టుచేశారు. ఇదే మొదటి గంజాయి కేసు. (స్వ. వి.)

పర్షియా పోరాటం విరమణ

రాయబారము అం జరుగుచున్నవి

టెహెరాన్, అక్టోబరు 7: ద. పర్షియాపోరాటము గతరాత్రి ఆగిపోయినదని పర్షియన్ ప్రధాన సైనిక కార్యస్థానము వారు ప్రకటించిరి. ద. పర్షియాలో తిరుగబడిన కాష్‌కాయ్ కొండజాతులవారి నాయకుడు నసీర్ కాష్కయిపర్షియా ప్రధానికి ఒక లేఖ నంపుచు రాయబారములను తిరిగి ప్రారంభింపవలసినదని కోరెను. యుద్ధవిరామమును పొడిగింపవలసినదనిగూడ ఆతడు తన అనుచరుల నాజ్ఞాపించెను. ఒకవంక నసీర్ కాష్కయికిని మరియొకవంక ఫార్సురాష్ట్ర గవర్నరు జనరలు, పర్షియా ప్రభుత్వసేనానులకును రాయబారములు సాగుచున్నవి.

పశ్చిమ పర్షియాయందలి కర్మాన్‌షా రాష్ట్రము నేడు శాంతముగా నున్నట్లు వార్తలు వచ్చినవి. ఈ రాష్ట్రము నకు ప్రక్కరాష్ట్రమగు కుర్దిస్థాను గవర్నరుగా నుండిన మస్సూలుక్ ఆర్ కర్మాన్‌షా గవర్నరు జనరలుగా నియమింపబడెను.

ప్రధానితప్పతక్కిన పర్షియనుమంత్రులందరు రాజీనామా నివ్వవలెనని, క్రొత్త మంత్రివర్గములో యిద్దరు కాష్‌కాయి సలహాదారులను చేర్చవలెనని, ఫార్సు రాష్ట్రమునకు స్వపరిపాలన మొసంగవలెనని నసీర్ కాష్‌కాయ్ కోరినట్లు తెలియుచున్నది.

ఇండియా కార్యదర్శికి సయ్యద్ తంతీ

సింధు రాష్ట్ర శాసనసభలలో అధికారుల జోక్యం గురించి, కొయలిషను పార్టీ నాయకుడు జి. యం. సయ్యదు గారు, ఇండియా మంత్రి పెథిక్ లారెన్సుకు ఫిర్యాదు చేస్తూ ఒక తంతి పంపినట్లు తెలుస్తున్నది. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపుటకు ఇద్దరు పార్లమెంటు సభ్యులనైనా పంపవలసిందిగా సయ్యద్ లారెన్సును కోరాడు.

అధికారులు ఏ విధంగా జోక్యం పుచ్చుకొంటూ ఉందీ తెలపడానికి ఒకటి రెండు నిదర్శనాలను కూడా వీరు నివేదించారు.

ఇదేవిధంగా సింధు గవర్నరుకూ, భారతరాజప్రతినిధికీ ఆక్షేపణలు పంపినట్లు కూడా తెలుస్తూఉంది.

ట్రిస్టీసమస్యను న్యాయంగా పరిష్కరించాలని పారిస్‌సభకు అమెరికా సెనెట్ సభ్యుని హెచ్చరిక

పారిస్, అక్టోబరు 7: యుద్ధములో అక్షరాజ్యములకు తోడ్పడిన 5 యూరోపీయ దేశములతోనూ మిత్రరాజ్యములు వ్రాసుకొనవలసిన చిత్తు సంధిపత్రములను గురించిన సమాలోచనల పూర్తిచేయుటకు ఇక 9 రోజులుమాత్రమే వ్యవధిఉన్నది. నేటితో పారిస్ సమావేశము ఆఖరి ఘట్టానికి వచ్చింది. ఇటలీ సంధిపత్రాన్ని పరిశీలించడానికి నేటిమధ్యాహ్నం పారిస్లో జరిగిన సంపూర్ణసమావేశంలో, అమెరికా కార్యకర్తకి సలహాదారుడైన శాసన సభ్యుడు టామ్‌కోనలీ మొట్టమొదట ఉపన్యసించాడు; సమావేశమునకు బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టుబెవిన్ అధ్యక్షత వహించాడు.

ఇటలీతో వ్రాసుకొనవలసిన శాంతి ఒడంబడికలో ట్రిస్టీ సమస్యయే ప్రధానమైనదనీ, ఈసమస్యను న్యాయ్యంగా పరిష్కరించడం అవసరమనీ టామ్‌కోనలీ అన్నాడు. ట్రిస్టీని స్వతంత్ర ప్రదేశంగా ప్రకటించి, అక్కడి ప్రజల ప్రాతిపదిక హక్కులను స్వాతంత్ర్యములను సంపూర్ణముగా సంరక్షించగలిగితేనే మిత్రరాజ్యాలు తమ బాధ్యతలను నిర్వహించినట్లవుతుంది. ఈస్వతంత్ర ప్రదేశంలో వైటివారి ప్రాబల్యమును చొరనివ్వకూడదు. ట్రిస్టీని పరిపాలించే గవర్నర్ను నియంతగా పరిగణించడానికి వీలులేదు. గవర్నరు చేసిన కార్య ఏదైనా అన్యాయమని తాము భావించినట్లయితే, దానివిషయమై ప్రజలు భద్రతా మండలికి విజ్ఞాపించడానికిఅవకాశమున్నది. గవర్నరు, ప్రపంచ శాంతిభద్రతల సంరక్షణబాధ్యత వహిస్తున్న మిత్రరాజ్య సంస్థయొక్క సేవకుడుమాత్రమే. గవర్నరు మీద నమ్మకం లేదంటే ఈ సంస్థమీదే నమ్మకం లేదన్నమాట. మధ్య యూర

(2-వ పేజీ చూడుడు)



సర్వజన సంవత్సరము

వ్యయ సం॥ ఆశ్వయుజ శు॥ త్రయో॥ 1946 సం॥ అక్టో 9 బుధవారం

సం॥ క్రమాన్ని 6-17 సాయం గం॥ తె 4-29 వరకు తి. 28 వర్జ్యం రా 12-51 ల 2-22 వ.

సం॥ పూర్ణిమ అక్టో 10 గురువారం

సం॥ పూర్ణిమ రా 2-10 తి॥ ప 2-10 వర్జ్యం రా 1-17 ల 2-46 వ.



ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ ఆశ్వయుజ శు॥ త్రయో॥

బుధవారము

డాలరు నిధి

సామ్రాజ్య డాలరు నిధి, యుద్ధానంతర నిర్మాణ డాలరు నిధిని గురించి ఏర్పడిన అపోహలను తొలగించుటకు భారత ప్రభుత్వము ఒక ప్రకటన చేసినది. ఈ రెండు నిధులు ఏ విధముగా ఏర్పడినది వివరించిరి. సామ్రాజ్యము లోని స్టర్లింగు దేశములు సంపాదించిన ఇతర దేశపైకము సంతను స్టర్లింగు రూపమున లండనులో కూడపెట్ట బడుచుండెను. అవసరము వచ్చినపుడు, ఆ స్టర్లింగును ఏ దేశపైకము కావలసివచ్చిన దానిలోనికి మార్చుకొనుట జరుగుతూ వచ్చినది. కాని యుద్ధమువచ్చిన తరువాత అలా మార్చుకొనుటకు రానురాను ఇబ్బందు లెక్కువగుట కారణమున ఉది పరిమితము చేయబడినది. నిలువయున్నవారు వాటిని తమ బద్దడిలో ఉంచుకొనక యుద్ధ నిర్వహణ కొరకు నినియోగించ అంగీకరించిరి. వాటిలో ఎక్కువ ఘనమైనది, విలువగలది అమెరికా కరెన్సీ అవుటచేత, దానికి డాలరు నిధి అని పేరువచ్చినది. ఆనిధికి భారత దేశ లెక్కని నిలువ తేలిన డాలరులు చేర్చబడెను. అయితే దాని నుండి ఆయా దేశములు ఎంత మొత్తమును తీసికొనవచ్చునని కేటాయింపబడలేదు.

అందువల్లనే, భారత దేశము తన ఇష్టము వచ్చినంతసరకును అమెరికానుండి రప్పించుకొనలేక పోయినది. ఆ నిధియొక్క పెరుగుదలను బట్టి తరుగుదలనుబట్టి పరిమితమైనది. అప్పటిలో భారత ప్రభుత్వము జాతీయమైయున్నట్లయితే ఈ పద్ధతికి అంగీకరించి యుండెడిదనుట అనుమానాస్పదము. ఈ ఏర్పాటు జరిగినపుడు భారత బ్రిటిషు ప్రభుత్వములకు తారతమ్యము లేదు.

యుద్ధము ప్రారంభమైనప్పటి నుండి, 1946 సం॥ మార్చి వరకు, భారత దేశమునకు బ్రిటను ద్వారారు 405 కోట్లు విలువగల డాలర్లు వచ్చినవని, సొంతమునకు ఖర్చుపెట్టినది పోగా, నికరము సామ్రాజ్య డాలరునిధికి 1945-46 సం॥ కు ఇచ్చినది రు 116 కోట్లని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. దానిలో కొంత ఆహారధాన్యదిగుమతికి ప్రభుత్వ ఖర్చుకు వినియోగింపబడినది. అయితే ఇంతటితో భారత దేశమున నున్న డాలరు పైకము అయి పోయిన దనుకొనకూడదనీ, నిధికి ఇచ్చిన దానికి, ఖర్చు పెట్టుకొన గలిగేదానికి సంబంధము లేదనికి.

అలా అనుటకు యుద్ధానంతర డాలరు నిధి అనునది పేరేయుంటూ కాలము. సామ్రాజ్యనిధి నుండి 20 మిలియనుల డాలర్లు 1944 సం॥లో దీనికి చేర్చబడినది. ఇది కాక, అమెరికాకు సహాయము చేయుటకు అంగీకరించుట వల్ల జపానులో విరోధము ముగిసిన తరువాత మరొక 20 మిలియనుల డాలరు లివ్వ బ్రిటను అంగీకరించినది. ఈ మొత్తము అమెరికాలో భారత దేశము ప్రత్యక్షముగా, జరిపిన వ్యాపారమువల్ల సంక్రమించిన దానిలోనిది. సామ్రాజ్యడాలరునిధి బ్రిటనుద్వారా వచ్చినది. పైని 20 మిలియను డాలర్లు 1944 సం॥ లో అమెరికాలో సరాసరి వ్యాపారము జరుపుటవల్ల వచ్చిన డాలర్లలో కొద్ది భాగము మాత్రమే. 1945 సం॥లో కూడ, అంతకు క్రిందటి సం॥ మంత వ్యాపారము జరిగిన మరొ 20 మిలియనులు ఇస్తామని వాగ్దానమిచ్చిరి. దాకాక మరతు చేర్చిరన్నమాట. ఇవన్నీ అయిపోయిన తరువాత సామ్రాజ్య నిధిలోనుంచి, తీసికొనవచ్చును. ఇంతవరకు పెద్ద యంత్రసామగ్రి దిగుమతి చేసికొనుటకు 28 మిలియనుల డాలరులే అనుమతించినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. కాబట్టి రెండు నిధులలోనిది ఇంకనువేరు మొత్తములు అలాగే యున్నవి.

ఈ నిధులవల్ల భారత దేశమునకు పెద్ద లాభము కలుగలేదని వ్యక్తమవుతున్నది.

భారత అవసరములకు డాలరు నిలువను స్వేచ్ఛగా వినియోగించుకొన నివ్వవలె ననియే భారత నాయకులు ప్రథమమునుండియు, కోరుచున్నారు. అందుకు తగినట్లుగా ఇదివరకున్న దిగుమతి అభ్యంతరములను తొలగించుటకు ప్రయత్నింప బడుచున్నదని ప్రభుత్వము చెప్పుట తృప్తికరమైన సంగతి. అయితే ఇక సామ్రాజ్యనిధి అనుదానిని రద్దుచేయుటకు భారత ప్రభుత్వము కోరవలసియున్నది. యుద్ధము ముగిసిన తరువాత కూడ దీనిని సాగించుటలో అర్థము లేదు. దీని ఏర్పాటువల్ల, భారత దేశమునకు కావలసినంతగ డాలర్లు లభించలేదు. పారిశ్రామికవృద్ధికి ఆ నిధి తోడ్పడలేకపోయినది. దీని లోనుండి ఖర్చుపెట్టబడిన రు 240 కోట్లు సామాన్యవస్తువుల దిగుమతికే వెచ్చింప బడినది. ఈ దేశము పారిశ్రామిక ఉపసరములకొరకు వినియోగింపకుండ బ్రిటిషు ప్రభుత్వము దూచినది.



మీకు కావలసిన రైసు హల్లర్లు, పిండిమిషనులు, సీకాయ మిషన్లు పంపు సెట్లు వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
20/బి, యెర్రబాలుచెట్టి వీధి,
జి. టి. మద్రాసు.

ఉత్తమమైన రకము! చౌకధర!

నిప్పు పెట్టెలు

మంచి కమిషనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు:
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

లివర్ జెన్
సునుపాళ్లలో లేని ఆహారపు ప్రతిఫలము
విశేషించి బుద్ధిబలా న్నువయోగించి కష్టించే మేధావంతులు, చాలనిదైహిక పరిశ్రమ వల్లా, అలవాటుగా తీసుకుంటూ వుండే ఆహారంవల్లా, నిత్యమలబద్ధకంతో బాధపడుతూ వుంటారు. అట్టివారికి "లివర్జెన్", మరియు అధికంగా శాకాహారములు గుణపరచును. S.T. L.

ప్రకటన

ఏస్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

పై ప్రాస్పెక్టసు పబ్లికేషను తేదీకిని, షేరు లిస్టు ముగింపు తేదీకిని వ్యవధి చాలతక్కువగా వుండుటచే దరఖాస్తులు తీసికొను తైము పొడిగింపవలసినదని అనేకచోట్లనుండి పలువురు కోరియుండుట గమనించి షేరు లిస్టు ముగింపు తేది 15—10—46 వరకు పొడిగింపబడినదని ప్రకటింప డైరెక్టరులు సంతసించుచున్నారు.

ప్రకటన

మాయస్టేటులోని పెదఆవుటపల్లి గ్రామము సముద్దారు చిరవోలు వెంకటరామయ్యగారిని 16—8—46 తేదీనుండి మా ఉద్యోగము నుండి తగ్గించడమయినది. ఆయనకు యివ్వబడిన 11-వ నెంబరు గల రశీదు పుస్తకము మాకు వప్పగించి యుండలేదు. గనుక పదరు రశీదు పుస్తకములోని నెం 47 రు రశీదు మొదలుకొనియిచ్చే రశీదులకు మేము బాధ్యులముకాము.

నూజివీడు. 5-10-46. } జమీందారు, మీర్జాపురం యెస్టేటు.

కవులు వేలం నోటీసు

తూర్పుగోదావరి జిల్లా కోర్టు
O. S. No. 36/35.

రామచంద్రపురంతాలూకా పందలపాక గ్రామంలో వున్న శ్రీ రంధి అప్పలస్వామి వగయిరాల శ్రీ సత్యనారాయణ 18 హార్సు పవర్ స్టీము యింజను రైసు మిల్లు కోర్టు రిశివరువల్ల 13—10—1946 తేది ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి ఒక సంవత్సరముకు అద్దెకు యిచ్చుటకు బహిరంగముగా పందలపాకగ్రామంలో మిల్లువద్ద వేలము వేయబడును. రోజు 1-కి ధాన్యం రమారమీ వుప్పుకు బియ్యం, పచ్చి బియ్యం 400 బస్తాలు తయారు అగును.

రాజమండ్రి. 5-10-1946. } V. N. Sarma, Receiver.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, వవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాంటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, జి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిలా.

GLASGOW PRINTING CO., HOWRAH
PICTURES and CALENDARS
WE ARE AGAIN AT YOUR SERVICE
WANTED AGENTS ALL OVER INDIA

మొక్కజొన్న తిండివంటలు

రుచికరమయిన పిండివంటలకు

మొక్కజొన్నపిండిని ఇతరధాన్యాలతో, తిండిగింజలతో చేర్చి ఇడ్లీ, దోసెలు, బజ్జీలు, బోండాలు, ఇంకా ఇష్టమైన తదితర పిండి వంటలు చేసుకొంటే, చాలా బాగుంటవి.

ఇడ్లి

కావలసిన వస్తువులు:—

పొట్టుదీసిన జొన్నలు		1½ ఆళాకులు
మినప్పప్పు	...	½ ఆళాకు
ఉప్పు	...	2 చిన్న చెంచాలు
బేకింగు సోడా	...	½ చిన్న చెంచా
నీళ్లు	...	1¼ ఆళాకు

పాకవిధానం:—
(1) ఒక ఆళాకు నీళ్ల నుపయోగించి, దీన్ని నానేసి సాయంకాలం జొన్నలను పిండిగా నూరాలి.
(2) మినపప్పును కూడ ½ ఆళాకు నీళ్ల నుపయోగించి నానేసి పిండి క్రింద నూరాలి.
(3) ఉప్పు, నూరిన పిండ్లను దాగా కలిపి ఒక పాత్రలో పులగపెట్టాలి.
(4) పొద్దున్నే బేకింగు సోడా కలిపి ఇడ్లి తయారు చేసుకోవచ్చు.

మద్రాసు గవర్నమెంటు, డైరెక్టర్ ఆఫ్ యిన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీవారిచే ప్రకటించబడినది.

కస్తూరిబాగాంధి అనాథశరణాలయం

బులుసు సాంబమూర్తి గారిచే ప్రారంభోత్సవం

పెద్దవడుగూరు, అక్టోబర్ 6: ఈ గ్రామస్థులు శ్రీ కె. చిన్నారపరెడ్డిగారు కస్తూరిబాగాంధినిధికి లోగడ 15 వేల రూపాయలు విరాళమిచ్చారు. వీరు ఇప్పుడు ఈ గ్రామంలో 'కస్తూరిబాగాంధి అనాథశరణాలయం' పెట్టి నిర్వహించేందుకు మరి 20 వేలున్నూ, కట్టడములు కట్టించేందుకు 2 వేలున్నూ దానంచేశారు.

కట్టడాలు తయారు అయే వరకూ తమ జిన్నింగు మిల్లులో కొన్ని గదులను ఈ శరణాలయానికిచ్చారు.

5-వ తేదీ ఉదయం పదిగంటలకు శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఈ శరణాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. ఇట్లాంటి సంస్థల కుండవలసిన ఆశయాలనూ, బాధ్యతలనూ వీటియెడల ప్రజలకుండే బాధ్యతలనూ వివరించి, చిన్నారపరెడ్డిగారి త్యాగోదార స్వభావములను ప్రశంసించి వారిని ఆశీర్వదించారు.

ఆ మీదట గ్రామ యువజన సంఘం వారి ఆధ్వర్యాన జరిగిన గాంధి జయంతి ఉత్సవంలో శ్రీ సాంబమూర్తిగారు, కల్లూరి సుబ్బారావుగారు, నీలం సంజీవరెడ్డిగార్లు పాల్గొన్నారు. జనాబ్ పెద్ద పకురుద్దీన్ సాహెబ్ గాంధి పటానికి పూజ చేశారు. (స్వ. వి.)

స్టేటుకాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుని అరెస్టు

అక్టోబరు 8: హైదరాబాదు స్టేటు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులైన బాబాసాహెబు పరంజపేగారిని బిదరు జిల్లా పోలీసులు బిదరుస్టేషన్‌లో అరెస్టు చేశారి. 5 నెలల క్రిందట నీలింగాలో వారు చేసిన ఉపన్యాసము దీనికి కారణమని తెలియుచున్నది.

బి. విజంగంగారి అరస్టు

తాలూకా కాంగ్రెసు కమిటీ ఆర్గనైజరగు బి. విజంగంగారిని తంసా (నాందేడుజిల్లా) పోలీసులు పోస్టాఫీసునుండి ఒక పార్సెలు తీసుకొని వచ్చుచుండగా అరస్టుచేసినట్లు స్టేటుకాంగ్రెసు ఆఫీసుకు వార్తవచ్చినది. (స్వ. వి.)

హైదరాబాద్ హిందువుల సత్యాగ్రహోద్యమం

ఆంధ్రుల తోడ్పాటుకై విజ్ఞప్తి

హైదరాబాద్ సంస్థాన హిందూమహాసభ కార్యదర్శి వి. వీరభద్రరావుగారు ఇట్లా విజ్ఞప్తి చేస్తున్నారు:

ప్రపంచమంతా ప్రజాసామ్యంకోసం పాటుపడుతూండగా, తోటి సంస్థానాలే ప్రజలకు సంతృప్తికరమైన రాజ్యాంగ సంస్కరణలు చేస్తూండగా హైదరాబాద్ సంస్థానం పూర్వఘోరణే అవలంబించింది. సంస్థానంలోని హిందువులు విసుగుచెంది 2 మాసాలక్రితం సత్యాగ్రహం ప్రారంభించారు. ఈ ఉద్యమం విజయం పొందితే ఒక్క హైదరాబాదు హిందువులకేకాక, ఆంధ్రులకూ, తదితరులకూకూడా ప్రయోజనం ఉంటుంది.

హైద్రాబాద్ అధికారుల ఆలోచనలూ, వారి పన్నాగాలూ అందరికీ తెలిసినవే. కనక అందరూ, ముఖ్యంగా ఆంధ్రులు, ధనసహాయంచేసీ, వలంటీర్లనుపంపీ ఈ ఉద్యమమునకు తోడ్పడ కోరుతున్నాను.

ఆదుర్రులో బౌద్ధస్తూపం

తూర్పుగోదావరిజిల్లా, రాజోలు తాలూకా ఆదుర్రు గ్రామంనుంచి పేడిచర్ల బాపన్నగారు ఇట్లా వ్రాస్తున్నారు: ఈ గ్రామంలో మా భూములలో తవ్వుపని చేయిస్తూండగా శిథిల బౌద్ధస్తూపములు బయల్పడినవి. కాకినాడ పి. ఆర్. కాలేజీలో చరిత్రోపన్యాసకులూ, చరిత్ర పరిశోధకులూ అగు శ్రీ వై. వెంకటరమణగారు శ్రీ నిమ్మకాయల సుబ్బారాయకవిగారితో మొన్న 2-వ తేదీన ఇక్కడికి వచ్చి స్తూపములను చూశారు.

ఇవి ఆంధ్ర శాతవాహనుల కాలమునాటివై ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ ఆదుర్రు అడలో ఆంధ్రపురి, ఆంధ్రఊరు, ఆంధ్రుర్రు అయిఉండవచ్చునని కూడా ఊహిస్తున్నారు.

ఈ స్తూపాలవల్ల గోదావరీ ప్రాంత ప్రాచీన నాగరకతకూడా తెలియవస్తుందన్నారు. నాగపూరులో ఈనెలలో జరుగనున్న భారత ఇతిహాస మహాసభలో ఈ స్తూపం విషయమై తెలియచేస్తానని కూడా వారన్నారు.

గడచిన వారంలో ప్రభుత్వ ఆర్కియాలజీ డిపార్టుమెంటు ఉద్యోగస్థులు వచ్చి చూసి ఇది అతిపురాతన కాలమునాటిదనీ, చాలా ప్రశస్తమైనదనీ, దీని సంరక్షణార్థం కట్టుదిట్టములు చేసెదమనీ చెప్పినారు.

రాయలసీమ కరువు పరిస్థితి

ప్రధానివద్దకు రాయబారం

యర్రగొండపాలెం, అక్టోబరు 3: ఆం॥ రా॥ ఆహార సంఘాధ్యక్షులు శ్రీ స్వామి ప్రేమానంద్, ఆం॥రా॥ కిసాన్ కాంగ్రెస్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారలు నిన్నటిదినం ప్రధానమంత్రి ప్రకాశంగారి యొద్దకు కరువు, ఆహార పరిస్థితులను చర్చించుటకై రాయబారము వెళ్లారు.

కరువు రిపోర్టును వారికిస్తూ రాయలసీమలో ప్రస్తుత కరువుపరిస్థితులను వారికి తెలియజేశారు. ఆంధ్రరాష్ట్రకాం॥ అధ్యక్షులు ఆచార్య రంగాగారును, ఆంధ్రరాష్ట్ర ఆహారసమితివారును గౌ॥రెవెన్యూ మంత్రి కరంసుగారును కరువుప్రాంతాల్లో పర్యటన మొనర్చిన పిదప, కరువు నివారణకై తాము చేయుచున్న కృషిని తెలియజేశారు.

ప్రధాని వారి సలహాలను శ్రద్ధతో ఆలకించారు. ఆహారసమితికి తమ హృదయపూర్వక సహకారముందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఆహారసమస్య కష్టతరమే అయినను ప్రజలు బెంగాలులోవలె చావబోరన్నారు.

తాత్కాలిక జాతీయప్రభుత్వ ఆహార మంత్రి డాక్టర్ రాజన్‌బాబును రాయలసీమకు ఆహ్వానించవలసిందిగా వారిని కోరగా, యిప్పుడు ఎక్కువ వ్యవధిలేనందున రాయలసీమకు రాజేకపోవచ్చు ననియు, అయినప్పటికి ఆహారసమితివారు రాజన్‌బాబును మదరాసులో కలుసుకోవలసిందనీ అన్నారు.

కడపలో హిందీ మహా విద్యాలయ ప్రారంభోత్సవం

ప్రకాశం, కోటిరెడ్డిగార్ల ప్రసంగాలు

కడప, అక్టోబరు 4: మొన్న 1-వ తేదీన ప్రధానమంత్రి ప్రకాశము పంతులుగారు ఇక్కడ హిందూస్థానీ మహావిద్యాలయమును ప్రారంభించిరి. ఈ విద్యాలయము హిందీభాష బోధించుటకై వలయు ఉపాధ్యాయులను తయారుచేయుటకు స్థాపింపబడినది. ఇందు ప్రస్తుతము 85 మంది విద్యార్థులు గలరు.

పతాకవందనోత్సవము జరిపిన తర్వాత ఎక్సైజుశాఖ మంత్రిగారైన శ్రీ కోటిరెడ్డిగారు మాటలాడుచూ, ప్రజలు తమ నిత్యకృత్యములలో కూడ పరభాష ఉపయోగించుట విచారకరమైన విషయమనీ, ఈ దేశప్రభుత్వవ్యవహారములన్నియు దేశమున కంతకు వర్తించు ఒక సాధారణభాషలో సాగింప వీలుండవలెననీ ఇందుకు సరిగా హిందీభాషకు తన ప్రోత్సాహము పాఠశాలలలో ఒసగవలయునని ప్రభుత్వము వారు ఉత్తరవులు గావించి ఉన్నారని తెలిపిరి.

మహావిద్యాలయమును ప్రారంభించుచు ప్రకాశం పంతులుగారు ఇట్లనిరి. "కద్దరు సంస్థలు" హిందీప్రచారకసంఘములు మొదలైన సంస్థలను గాంధిజీ దూరదృష్టితో అధికారయుతమైన రాజకీయములతో సంబంధము లేకుండా ఏర్పాటుచేసియున్నారు. ఈసంస్థలలో పనిచేయువారెల్లరు స్వార్థములేక ప్రజాసేవ ఒనర్చుచున్నారు. ఇది ఎంతయు శ్లాఘనీయము. కేంద్రశాసనసభా వ్యవహారములు హిందీభాషలోనే ప్రారంభమగుట మీరు చూడగలరు. హిందూస్థానీ భాషకును-ఉర్దూ భాషకును ఎంతయో భేదములేదు. ఈ విషయమై నొక్కి చెప్పుట చాల అవసరమై ఉన్నది. లిపిశేషలవలె తెలుగువారు ఇతరభాషలు నేర్చుకొనుటలో ఏలాటిశ్రద్ధ-పట్టుదల చూపుటలేదు. వారు సోమరితనమును పారదోలి పరిసరరాష్ట్రభాషలను నేర్చుకొనవలెను హిందీభాషను విధిగా అభ్యసింపవలెను.

ఈరాష్ట్రములో ఉన్న పాఠశాలలన్నిటిలోను హిందీని ప్రారంభించుటకు వీలులేకపోయినది. అందువల్ల ప్రస్తుతము 500 పాఠశాలలలో ప్రారంభించి క్రమక్రమముగా అభివృద్ధిచేయు సంకల్పించినాము." దక్షిణభారతదేశ హిందీప్రచారకసభ కార్యదర్శిగారైన శ్రీ యం. సత్యనారాయణగారు వందనములు అర్పించుటతో సభ ముగిసెను. (స్వ. వి.)

తీగలేరు ప్రాజెక్టు ఆవశ్యకత

మార్కాపురం, అక్టోబరు 4: ప్రధాని ప్రకాశం పంతులుగారు ఎర్రగొండపాలెం నుంచి గురువారెడ్డిపాలెం పోతుండగా దోవలో తోకపల్లె గ్రామస్థులు 400 మంది వారిని సందర్శించి, తాము వర్షాధారపు పైర్లతో బ్రతుకనున్నామనీ, జలాధారం తీగలేరుకు ప్రాజెక్టు కట్టిస్తే మేలుఅనీ చెప్పుకొనిరి. ఈప్రాజెక్టుపని కొంత జరిగి ఆగిపోయినదనిరి. ప్రధాని తగిన ఏర్పాట్లు చేసెదమనిరి. (స్వ. వి.)

గాంధి జయంతి

ఆంధ్రదేశమంతటా పుత్సవాలు

సెప్టెంబర్-22 నుంచీ అక్టోబర్ 2 వరకు తెలుగుదేశం నాలుగు చెరగులా మహాత్మాగాంధి జయంత్యుత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సోత్సాహంగా జరిగాయి.

ప్రభాతఫేరీలు, గాంధిపట ఊరేగింపులు, రథోత్సవాలు, నూలువడుకు పోటీలూ, సూత్రయజ్ఞాలూ, సభలూ, వైజ్ఞానిక ప్రదర్శనలూ, బుర్రకథలూ మహా వైభవంగా జరిగాయి.

స్థలాభావంవల్ల ఆ యాపట్టణ, గ్రామాదులపేర్లను మాత్రం ఈదిగువ ప్రచురిస్తున్నాము.

పోరుమామిళ్ల, రాయచోటి, చిత్తూరు, రాజులగురువాయపల్లె, మంచూరు, చిన్నాదుద్యాల, కలిగిరి, అప్పికట్ల, గుంతకల్లు, సింహాద్రిపురం, నగరడౌణ, మొలగవల్లి, రామదుర్గం, నందికొట్కూరు, చుండుపల్లె, చల్మహూరు, రంగశాయపురం, కర్నూలుటపల్లె, చిత్రావల్లె, ములకలచెరువు, మాధవరం, రంగాపురం, చౌడేపల్లి, చింతలపాడు, తాడిపత్రి, పుల్లంపేట, పామిడి, తెనాలి, దామరపాకం, వెల్దుర్తి, జమ్మలమడుగు, అనంతపురం, వాయల్పాడు, గుత్తి, పెరికెకూడెం, నిడుబ్రోలు, పొన్నూరు, చుండూరు, మోదుకూరు, వేటపాలెం, చేబ్రోలు, మునిపల్లె, తాడిపర్తి, మామిళ్లపల్లి, అప్పికట్ల, యింటూరు, సంగుపాలెం, కనగాల, గూడవల్లి, నడింపల్లి, పొన్నపల్లి, చెరుకపల్లి, కావూరు, గోవాడ, అమృతలూరు తురిమెళ్ల, యలవర్రు, మద్దూరు, గుంటూరు, కదిరి, నందివాడ, పెంజెంద్ర, కాకినాడ, అమలాపురం, కవిటెం, మునిపల్లె, తమ్మసముద్రం, బ్రాహ్మణకొప, నందూరు, మార్టేరు, కైకలూరు, ముదునూరు, నర్సారావుపేట, వడూరు, కనగాల, భవనవారిపాలెం, వెంకటగిరి, పెదరావూరు, భీమడోలు, కొడవలూరు, చందలూరు, కనగాల, నూజివీడు, ఆకునూరు, గొడవర్రి కురుమద్దాలి, సింగుపాలెం, వారణాసి, రాయదుర్గం, శ్రీకాకుళం, గూటాల, దెల్లూరు, అరుపూరు, గుడ్లవల్లేరు, హీరమండలం, తెనాలి, సుద్దపల్లి, చేబ్రోలు, బందరు, తాళ్లరేవు, కంతేరు, ఖమ్మమెట్టు, కడప, తిరుత్తని, చెరుకుపల్లి, అగ్రహారం, ద్రాక్షారామం, ఎమ్మిగనూరు, నర్సాపురం, తోగరాం, కలివరం, గుండగొలను, విజయనగరం, కొమరాడ, ఉప్పాడ, ఆనకాపల్లి, సుంకేశ్వరం, నాళహల్లి, హోసపేట, చిన్నగంజాం, చామర్లకోట, దొమ్మేరు, నరసన్నపేట, రాజోలు, ఈతేరు, యలమర్రు, కొత్తపల్లి, మురమండ, ఆకివీడు, చోడవరం, అవనిగడ్డ, సోంపేట, పోలవరం, భీమునిపట్నం, భట్టిప్రోలు, అనిడి, యేలేశ్వరం, జమ్ములపాలెం, ఊరవకొండ, నడుపల్లి, పొందూరు శ్రీనివాసపురం, ఆలపాడు, కణుగులవల్ల, పురుషోత్తమపురం, ప్రగడవరం, విరిపూరు, శింగరాయకొండ, గిద్దలూరు, నంద్యాల, పత్తికొండ, మల్లివోలు, మృత్యుంజయనగరం, కలువదేవకుంట, కోవూరు, సుబ్బారెడ్డిపాలెం, చుండూరు, సింధ్ర, కొట్టాలపల్లె, తుంబూరు, రాజానగరం, దుద్యాల, కల్యాణదుర్గం, పులిచెందుల, జీలుగుమిల్లి, శేకూరు, మంగళగిరి, ప్రగడవరం, మున్నంగి, కొండంగి, పోతపోలు, కురవపల్లె, వల్లూరు, తూమకూరు, అయిభీమవరం, నగరి, పీరులపాడు, పెద్దకలకాట్టూర్, గొల్లప్రోలు, విజయనగరం, లేలంగి, తాళ్ళరేవు, యాతముక్కల, తుని, గూటాల, విస్సన్నపేట, యాడకి, కవటి, బెల్లుపాడు, నిజాంపట్నం, యెరోరు, కొత్తకోట, ముక్కినూతలపాడు, పల్లకడియం, మాచర్ల, రాయవరం, కంకిపాడు, కల్యాణదుర్గం, మడకశిర, కాళహస్తి, మార్కాపురం, చదురు, గుంటూరు.

47 గ్రామాలలో నిర్బంధ ప్రాథమికవిద్య

కర్నూలు జిల్లాబోర్డు తీర్మానం

కర్నూలు, అక్టోబర్ 4: ఈ జిల్లా బోర్డు సాధారణ సమావేశం మొన్న 28 న ప్రెసిడెంటు శ్రీ బి. పి. శేషారెడ్డిగారి అధ్యక్షతను జరిగినపుడు అక్టోబర్ నుండి జిల్లాలోని అన్ని తాలూకాలలో ముఖ్యమైన 47 గ్రామములలో నిర్బంధ ప్రాథమికవిద్య ప్రవేశపెట్టుటకు తీర్మానించిరి.

శింగరిశెట్టి సుందరమ్మగారి యెండోమెంటులో మిగిలియున్న రూ 15,000/- లకు ఆమె పేరుతో ఒక ఆస్పత్రి భవనమును గడివేముల గ్రామములో కట్టుటకు తీర్మానించిరి.

పైన తెలిపిన ముఖ్య తీర్మానములు గాక, మరి 112 చిల్లర తీర్మానములు ఆమోదింపబడెను. (స్వ. వి.)

రాయలసీమబ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు— బళ్ళారి

30-6-1947 మించకుండ మెచూరు అగునట్లుగా 3 నెలలు అంతకుమించిన కాలమునకు, సంవత్సరమునకు 3% చొప్పున సీజన్ డిపాజిట్లు యిప్పుడు బ్యాంకువారు అంగీకరింతురు.

బి. వి. శేషగిరిరావు, బి. కామ్.,
సెక్రటరీ, బళ్ళారి.

నోటీసు

యలమంచిలి డి॥ ము॥ కోర్టులో
O. S. No. 190 of 1946.

వాదులు: 1. కడ్మిశెట్టి మంగరాజుగారు, 2. యీ సత్యనారాయణగారు.

ప్రతివాదులు: 1. అద్దంకి అప్పలస్వామి (నెం 46 గల్లీ రంగం) 2. యీ మహాలక్ష్మి, 3. యీ కొండమ, 4. యీ రమణ, 3, 4 ప్రా॥లు మై॥ గా॥ తల్లి 2 ప్రతివాది, 5. రెడ్డి అప్పడు సా॥ విశాఖపట్నంజిల్లా సర్వశిద్ధి తా॥ లాలం కోదూరు శివారు వాశెట్లపాలెం.

1-వ ప్రతివాదికి నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా: 5-వ ప్రతివాది పేర 1-వ ప్రతివాది 15-10-1929 తేదీని రు 300-0-0 లకు వ్రాసిన 8॥ అయిదేజు తనఖాపత్రము 1-వ వాదిన్నీ, 2-వ వాది అ॥ తండ్రిన్నీ ట్రాన్సఫరును పొంది రు 870-12-0 లకు యలమంచిలి డి॥ ము॥ కోర్టులో దావాను తెచ్చినాడు. 1-వ ప్రతివాది రంగూన్‌లో వుండుటను అతనికి నోటీసు ప్రకటనద్వారా తెలియజేయు నిమిత్తము 21—10—1946 తేదికి వాయిదా వేసినారు. ఆ క్షేపణలు పదరు దినం హాజరై తెలియపర్చుకొననిచో Exparty డిక్రీ కాబడునని ప్రకటించడమయినది.

ఎలమంచిలి. 8-10-46. } P. V. Subba Rao, B. SC. L. L. B. వాదుల తరఫు అడ్వకేటు.

దూది, బంగారము, వెండి, మిరియాలు, పేర్లలో ఫార్వర్డు, రెడీ వ్యాపారము నందు కొద్దిపెట్టుబడితో పెద్దవ్యాపారముతో మంచి లాభములకు యీక్రింది వారితో సంప్రతించుడు.

రాంనారాయన్ పొద్దార్ & కో.
431, మింటు వీధి, మదరాసు. జి. టి.
(H. O. Ha nam St., Fort, Bombay)
Phone: 4227. Grams; 'KERPALU'

కొలినాస్ వాడటం ప్రారంభించండి. దానిమీద మీకు అభిమానం ఏర్పడుతుంది. ఎందుకంటే

అది చక్కగా పరిశుభ్రపరుస్తుంది. చురుకైన కొలినాస్ నురుగు మీ పళ్ల సహజ సౌందర్యాన్ని చూపెట్టుటకు సహాయపడుతుంది.

రుచి కరమైనది. కొలినాస్ మీ శ్వాసను సుగంధయుతంగా చేసుంది.

చౌక. వాడటానికి మీకు కావలిందల్లా అరంగుళం కొలినాస్ మాత్రమే.



కొలినాస్ వాడండి 80 దేశాల అభిమానాన్ని చూరగొన్నది

K. 308 Telugu

సేదతీర్చు సిగరెటు

ప్యాసింగ్ షో సిగరెట్లు సేదదీర్చు గుణమునకు ప్రసిద్ధిగాంచినవి.
అవి ఎక్కువ ఆరోగ్యపరిస్థితులలో, శ్రేష్టమైన పుగాకునుండి తయారు చేయబడినవి.

3 అణాలకు 10
PASSING SHOW

P.S. 94

నోటీసు

కొంగర అబ్బాయిదొర అనే గెడ్డెయ్య నా దత్తతకుమారుడు అని చెప్పుకుంటూ బుగ్గలు [illegible] చేయుటకు ప్రయత్నము చేస్తున్నాడు అని తెలిసింది. అతనిని నేను యెన్నడు దత్తతచేసుకోలేదు. నాకు కొడుకు [illegible] కలరు. నా తాలూకు ఆస్తి [illegible] నా స్వార్జితము ఆస్తిని అతి భాగపు దొంగతనాన్ని అయివున్నది. అది కూడా నా స్వార్జితమే అయివున్నది. అందువల్ల సదరు అబ్బాయి దొర అనే గెడ్డెయ్య చెప్పే మాటలు నమ్మి యెవరైనను అతనికి బదులు వస్తువులు యిచ్చే యెడల ఆ బాకీలకు నా తాలూకు ఆస్తి జవాబుదారీ కాదు.

కొంగర చిన్నయ్యదొర,
2-10-46 } అణిచేరుకుతారారు.

ఇండో కమర్షియల్ బ్యాంకు, లిమిటెడ్.

ఈ క్రింది స్థలములలో యీ బ్యాంకు యొక్క సబ్ ఆఫీసు తెరవబడినది.

జయపూర్ (ఒరిస్సా)
మరియు
చీపురుపల్లి (విశాఖపట్టణం)

అన్ని విధములైన బ్యాంకింగు వ్యాపారము నిర్వహింపబడును.

ఎస్.ఎస్.ఎన్. శంకరలింగఅయ్యర్,
మేనేజింగు డైరెక్టర్.

ప్రకటన

మెసర్సు బిస్నీ అండ్ కో,

(మద్రాసు) లిమిటెడ్, వారు విశాఖపట్టణములో తమ బ్రాంచి ఆఫీసును తిరిగి తెరచినారు. ఉత్తర సర్కారులు-దత్తమండలములనుండి యీ క్రిందివాటి కొరకు యెంక్వయిరీలను సంతోషముగా గమనించదరు.

పెయింట్లు; ఏనామెల్సు; వార్నీషులు; డిస్టెంపర్సు; ఎలక్ట్రికల్ సామానులైను (లిస్నీడు ఆయిల్); లిథో వార్నీషులు; ఆయిల్ ఇంజనులు; బెల్టింగులు; బాల్ అండు రోలర్ బేరింగులు; గ్రీజ్; హార్డ్సు బ్లేడులు; ఫైళ్లు; ఎలక్ట్రిక్ వెల్డింగు ప్లాంట్సు; "సైట్ ఫీడ్" (Sight Feed) అసిటిలీన్ జెనరేటరు మరియు "విక్టర్" ఆక్సి అసిటిలీన్ వెల్డింగు అండ్ కటింగు ఎక్విపుమెంట్; పంపులు; అన్ని పనులకు పనికివచ్చే టూలుకులు—ఎమ్. ఎస్. అండ్ ప్రెస్టన్ బ్లేడ్; వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ మరియు ఫిల్టర్లు; ఎలెక్ట్రికల్ మెషినరీ మరియు పరికరములు; బైరింగ్; ఎలక్ట్రిక్ బల్బులు మున్నగునవి; రబ్బర్ గోవులు; హస్తకవచములు, షీటింగు, హోసుపైపులు; రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగు (కమర్షియల్ అండ్ డొమెస్టిక్); టార్పాలిన్లు; ఫెనాకులు (సిసాల్, నార, జనపనార మరియు నూలు) హెడ్డుకార్డు, షాప్ వైపర్సు, జ్యూట్ గాన్సెట్టింగు.

ఉత్తర సర్కారులు, దత్తమండలముల వారు యీ క్రింది చిరునామాకు వారికి కావలసిన వానిని గురించి వివరముగా వ్రాసిన యెడల శ్రద్ధతో పరిశీలించి వెంటనే గమనింపబడును.

మెసర్సు బిస్నీ అండ్ కో,
(మద్రాసు) లిమిటెడ్,
విశాఖపట్టణము.

లీగ్ నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

న్యాయ అధికరణం పాస్యం కాని అనరో ధించాలని రాజకీయులు అంటున్నారు.

మరికొన్ని వివరాలు

అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్, ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్, న్యూఢిల్లీ విలేఖరులు ఈకింది వివరాలను తెలిపారు.

ఈ ఉదయం (7 తేదీ) భోపాల్ నవాబ్ గారు గాంధిజీని మరొకసారి కలుసుకున్నారు. అంతకుముందు భోపాల్ నవాబుగారు జిన్నాగారిని కలుసుకున్నారు.

ముస్లింలీగ్ కార్యవర్గ సమావేశం ఇవాళ ఉదయం 11 గం నుంచి 1-30 వరకూ జరిగింది. జిన్నాగారు తెలిపిన ఆక్షేపణలకు వైస్రాయిప్రతిపాదిత సమాధానాన్ని కార్యవర్గం చర్చించిందని, సమావేశానంతరం కార్యదర్శి లియాఖత్ ఆలీఖాన్ గారు ప్రకటించారు.

నెహ్రూ, జిన్నా సమావేశము భోపాల్ నవాబు బసలో సాయంత్రము 6 గంటలకు ప్రారంభమైంది. జిన్నాగారు మాత్రం అయిదు గంటలకే వచ్చారు. నెహ్రూగారు వచ్చే లోపున వీరు భోపాల్ నవాబుతో సంప్రదింపులు సాగించారు. నెహ్రూగారు సరిగ్గా ఆరు గంటలకు వచ్చారు. 7-30 గంటలకు సంప్రతింపులు పూర్తికాగానే నెహ్రూగారు నేరుగా గాంధిజీ బసకు వెళ్లారు. 7-35 నుండి 8-15 వరకూ వీరు గాంధిజీతో సంప్రతిస్తూనే ఉన్నారు.

గాంధిజీ సందేశం

ఇవాళ గాంధిజీ మౌనదినం. అందుచేత ప్రార్థన సభకు ఒక సందేశం వ్రాసి పంపించారు. ప్రస్తుతం పండిట్ నెహ్రూ, జిన్నాగార్లు జరుపుతున్న సంప్రతింపుల ప్రస్తావించి, ముస్లిములీగ్ కేంద్ర ప్రభుత్వములో చేరుతుందని ఆశిస్తున్నామని ఆ సందేశంలో తెలియజేసినారు.

"ముస్లిములీగు కేంద్రమంత్రివర్గములో చేరుతుందని ఆశించడానికి వీలు కలిగించే సంప్రతింపులు సాగుతూ ఉన్నవి. 1916, ఖిలాఫత్ ఉద్యమము అప్పటి ఒడంబడిక, సమాధానాల కంటే, కూడా ఈ దఫా ఏర్పడే సమాధానం ఎక్కువ కాలం మనగలదని మన మందరం భగవంతుని ప్రార్థించాలి. ఇంక మీదట భ్రూణహత్యలు జరుగరనీ, అందరు శాంతి జీవితాలగడుపగలుగుతారనీ కూడా మనం ప్రార్థనలు చేయాలి"

అని గాంధిజీ ఈ సందేశంలో ప్రకటించారు.

రాజకీయజ్ఞుల వ్యాఖ్య

కొద్ది రోజులుగా నిర్విరామంగా ఇక్కడ జరుగుతూ ఉన్న సంప్రతింపుల గురించి పూర్తి వివరాలు గాంధిజీకి తెలుసును, సాధికారంగా మాట్లాడగలవాడాయన. ఈ సంప్రతింపుల్లో ఆయన ప్రధాన ప్రముఖభూమికను వహించారు. కనుక ఆయన ఈ సాయంకాలం ప్రార్థనసభకి ఇచ్చిన సందేశం చాలా ప్రధానమైందనీ, పరిస్థితులు చాలా ఆశావహంగా ఉన్నాయనీ భావించడానికీ సందేశం ఆధారమిస్తున్నదనీ ఢిల్లీ రాజకీయవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. నేటి సాయంకాలం న్యూఢిల్లీలో సర్వవ్యాప్తమై ఉన్న ఆశాభావాలను గ్రోడీకరించి గాంధిజీ ప్రకటించారని వీరంటున్నారు.

గాంధిజీ ప్రార్థనసభకు హాజరుకాలేదు. ఆయన సందేశాన్ని ప్రజలింటూన్నపుడు గాంధిజీ నెహ్రూతో నెహ్రూ-జిన్నా సంప్రతింపుల చర్చిస్తూ ఉన్నారు.

నేటి జిన్నా-జవహర్‌లాల్ సమావేశం చాలా ప్రధానమైందనీ, లీగ్ ఏ మరకులపై కేంద్రమంత్రివర్గంలో చేరేదీ ఖచ్చితంగా ఈ సమావేశంలోనే నిర్ణయమైందనీ, విషయజ్ఞులు చెప్పుకున్నారు.

నేటి జిన్నా-నెహ్రూ సమావేశంలో చేరిన అంశములపై లీగ్ కార్యవర్గం రేపటి సమావేశంలో తన అభిప్రాయాలను తెలుపుకుంది. లీగ్ నిర్ణయం బుధవారం నాటికి బహిరంగం కావచ్చునని అనుకుంటున్నారు.

నెహ్రూ వెళ్లిపోయిన తరువాత జిన్నాగారు దాదాపు అరగంటసేపు భోపాల్ నవాబుగారితో సంప్రతించారు.

ముస్లింలీగ్ కార్యవర్గం మంగళవారం (8 తేదీ) ఉదయం 10-45 కు లియాఖత్ ఆలీఖాన్ బస (న్యూఢిల్లీ) లో సమావేశమైంది.

డాలరు నిధి

1 వ పేజీ తరువాయి

లోకి మార్చడం సాధ్యం కాలేదు. అందుచేత స్టెర్లింగ్ బ్లాక్ దేశాలు ఒక ఒప్పందానికి వచ్చినవి. ఉన్న కొద్ది విదేశ నాణెములను జాగ్రత్తగా కేవలం యుద్ధ నిర్వహణ కార్యాలకు మాత్రం వినియోగించడానికి అంగీకరించారు. ఈ దేశాలన్నింటి విదేశీనాణెములూ ఒకే ఒక నిధిలో ఉంటూ వచ్చినవి. ఆ నిధి బాంక్ ఆఫ్ ఇంగ్లాండు ఖాతాలో ఉంది. ఈ నిధిలో ప్రధానమైన నాణెం అమెరికా డాలరు. అందుచేత ఈ నిధికి సామ్రాజ్య డాలరు నిధి (ఎంపైర్ డాలరుపూలు) అంటూవచ్చారు. కాని ఇది కేవలం స్టెర్లింగ్ బ్లాక్ దేశాల నాణెముల మారకపు నిధిగానే ఉంది.

ఈ డాలరుపూలు నిర్వహణంలో ఏ దేశం, ఏ నాణాలను ఎంతవరకు వినియోగించుకోవచ్చును అనే విషయంలో ఏలాంటి ఖచ్చితమైన ఏర్పాటూ చేయలేదు. కేవలం స్టెర్లింగ్ ప్రాంతంలో లభ్యంకానట్టి వస్తువులను, అత్యవసరమైనవ్వడు, సంపాదించుటకు మాత్రమే ఈ నిధిలోని ద్రవ్యాన్ని వినియోగించుకోవాలనే మరుతూ ఒకటిఉంది. అవసరానవసరములు నిర్ణయించేయడంలో కొంత ఇబ్బంది కలిగింది. ఆయా వస్తువులు యుద్ధ నిర్వహణ కవసరమా? పౌరజీవనాన్ని యుద్ధకాలపు ప్రమాణానికి తగినట్టు ఉంచడాని కీఖర్చు అవసరమా అనే ప్రశ్నలు బయలుదేరినవి.

యుద్ధం తగ్గుముఖిసిపోవడంలో ఈ అవసరానవసరముల విచక్షణ అప్రధానమైంది. వీలునుబట్టి కేంద్ర ప్రభుత్వం ధారాళంగానే మారకపు సౌకర్యాలను కలిగిస్తూ వచ్చింది.

అలభ్యమైన విదేశీద్రవ్యం భారతదేశాని కెంతకలిగింది అనేదానికి సంబంధించిన లెక్కలు కొన్ని ఆర్థికసభ్యుని బడ్జెట్ ప్రసంగంలో (ఫిబ్రవరి) తెలుపబడినవి.

యుద్ధం ప్రారంభమైనదిమొదలు 1946 మార్చి 31 వరకూ భారతదేశం 405 కోట్ల రూపాయల విలువగల డాలరులను సంపాదించింది. ఇందులో 240 కోట్ల రూపాయల విలువగల డాలరులను ఖర్చుచేసింది. పోతే 165 కోట్ల రూపాయల డాలరులు మాత్రం ఉన్నాయి. అయితే భారతదేశం తాను సంపాదించిన దానికంటె ఎక్కువగా కెనడా, స్వీడన్, స్విట్జర్లాండ్ పోర్చుగల్ నాణెములను వాడింది. ఈ విధంగా వాడుకచేసింది 41 కోట్ల రూపాయిల వరకూ ఉంది. ఈ మొత్తం తీసివేస్తే భారతదేశానికి డాలరు నిధిలో మిగిలింది 114 కోట్ల రూపాయిలే.

1946 జూనతో అంతమయ్యే మూడు మాసాల్లోనూ ఈ 114 కోట్ల నుండి చాలా భాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఖర్చుచేసివేసింది. ఇందులో కొంత ఆహారధాన్యాలకు వినియోగమైంది. కొంత ప్రభుత్వం ఖాతాను ఖర్చు అయింది.

అయితే ఈ అంకెలను బట్టి ఇదే భారతదేశం వాటా అని ఎవ్వరూ నిర్ణయించుకోరాదు. మనం డాలరునిధికి ఇచ్చినదానికి ఖర్చుచేసిందానికి ఏమీ సంబంధం లేదు.

యుద్ధానంతర డాలరు నిధి అంటూ ఒకటి ఉన్నట్లు అందరికీ తెలుసును. 1944 లో ఓ నిధిక సామ్రాజ్యడాలరు నిధినుండి 2 కోట్లు ఇచ్చారు.

జపాన్ యుద్ధం ముగిసిపోయింతరువాత కీలకయంత్రాలను కొనుక్కోడానికి ఉపయోగపడగలందుటకుగాను మరో 200 లక్షల డాలరులను ఒక ప్రత్యేక నిధిగా ఏర్పాటుచేయడానికి 1943-44 సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం వొప్పుకున్నది. ఈ నిధిలో ఉన్న డాలరులు పూర్తిగా అయిపోతేగాని అమెరికాలో యంత్రసామగ్రికొనడానికి సామ్రాజ్య డాలరు నిధినుండి వేరే కోరుటకు వీలులేదు. 1944 లో ఇండియా - అమెరికాలకు జరిగిన వ్యాపారంమీద ఈ మొత్తాన్ని నిర్ణయించారు. అదేప్రకారం 1945 కు మరో 2 కోట్ల డాలరులను ఈనిధికి చేర్చినారు.

కీలకయంత్రాలను కొనుక్కునేందుకు ఈనిధిలో ఉన్న డాలరులే మనకు ఉన్నవనే ఒక అపోహ ప్రబలంగాఉంది. అది అపోహే అవసరం అయితే డాలరు నిధి నుండి కూడా తీసుకోవచ్చును.

ఇప్పటికే భారత ప్రభుత్వం దాదాపు 280 లక్షల డాలరుల విలువగల యంత్రసామగ్రిని అమెరికాలో కొనడానికి అనుమతి ఇచ్చారు.

యుద్ధము ముగియడంతో పరిస్థితులు మారిపోయినవనీ అందుచేత దిగుమతి వ్యాపారం విషయములో భారత పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా ప్రభుత్వ విధానం మార్పు చెందిందనీ ఈ ప్రకటన తెలుపుతూ ఉంది.

ఆటంబాంబులరహస్యం

(1-వ పేజీ తరువాయి)

ఇంతవరకూ ఇంగ్లండుకు ఆటం బాంబులు లేవు; ఆటంబాంబులు ఇంగ్లండు హస్తగతం అవడం ఇదే ప్రథమపర్యాయం. ఈ విషయం చాలా గమనార్హమైనది." ఆటం బాంబు ఉత్పత్తికి అజమాయిషీ వహిస్తున్న మేజర్ జనరల్ లెస్లీ ఆర్ గ్రోవ్స్, ప్రస్తుతం తానేమీ వ్యాఖ్యానించ దలచలేదనీ, ముందు పియర్సన్ చేసిన ప్రకటన యొక్క పూర్తిపాఠం చూడాలనీ అన్నాడు.

యుద్ధకార్యదర్శి నిరాకరణ

అక్టోబరు 7: యుద్ధకార్యదర్శి రాబర్టు పియర్సన్ నేటి రాత్రి ఇలా ప్రకటించాడు:- "అమెరికా బ్రిటనకు కొన్ని ఆటం బాంబులిచ్చిందని గత రాత్రి డ్రూపియర్సన్ ప్రకటించినవార్త ఎంతమాత్రమూ యథార్థంకాదు."

బ్రిటిషు సప్లయిశాఖవారు పియర్సన్ ప్రకటనను గురించి వ్యాఖ్యానించ నిరాకరించారు. మంత్రివర్గము ఆనతి ఇవ్వనిదే ఇటువంటి విషయమును గురించి వ్యాఖ్యానించకూడదని వారు అన్నారు.

మదరాసు ప్రభుత్వ వస్త్రపరిశ్రమలవిధానం

వర్తకసంఘముల విమర్శ

మదరాసు, అక్టోబరు 8: మదరాసు ప్రభుత్వం వారు, ముక్కుందు యీ రాష్ట్రంలో క్రొత్తవడుకు నేకమిల్లులు స్థాపించుటకు అనుమతించరని, ఉన్నవాటికి కరువులు ఎక్కువచేయుట కనుమతించమని ప్రకటించిన విధానము యింత త్వరగా అనుసరింపవద్దని కాదని తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గంవారు అభిప్రాయం పెలిబుచ్చుచు తీర్మానించిరి.

ఆంధ్ర వాణిజ్యసంఘ కార్యవర్గం వారు, ప్రధానియు, ఆహారశాఖ మంత్రియు ప్రజలనుగాని, శాసనసభనుగాని సంప్రదించవది యిట్లు ప్రకటించుట అనుచితమని రి. ఆంధ్ర ప్రాంతములందు దక్షిణాది మిల్లులతో పోల్చగల ఒక్కవస్త్రపు మిల్లు గూడ లేదు. వస్త్రపరిశ్రమ అభివృద్ధి చేయుటకు యిటీవలనే 8 తక 10 మిల్లులు స్థాపించుటకు అనుమతించబడెను. తుంగభద్ర ప్రాజెక్టు వచ్చినాక యింకను చాల కట్టవలసియుండగ, యిట్టి విధానం అనుసరించుట ఆంధ్రరాష్ట్రమునకు వినాశకరమని చెంబరువారు అభిప్రాయపడుచున్నారు బియ్యంమరలకు గూడ ప్రభుత్వంవారు ప్రతికూలంగా నుండుటకు ఆశ్చర్యపడుచున్నారు.

దక్షిణఇండియా వాణిజ్యసంఘాధ్యక్షులు సర్ అలగప్ప చెట్టిగారు, ఇండియా ప్రభుత్వం టెక్స్టయిలు కమిషను ధర్మవీర్ గారికి స్వాగతమిస్తు, మదరాసు ప్రభుత్వమువారు వస్త్రపరిశ్రమను అణచివేయు యిట్టి విధానమును అనుసరించకుండచేసి కేంద్రప్రభుత్వంవారు పరిశ్రమను రక్షించాలని రి. ద. ఇ. వాణిజ్యసంఘంవారు ధర్మవీరుగారికి దాఖలుచేసిన ప్రణాళికలో రాష్ట్రమునందు 69 మిల్లు లున్నవనియు, కావలసినదానిలో 80% వస్త్రములు లోటుగా నున్నవనియు 500,000 చేమగ్గాలకు నూలుచాలక నెలకు 3 వారాలు పనిలేకుండా యున్నవనియు చెప్పిరి.

ధర్మవీరుగారు ప్రత్యుత్తర మొసంగుచు చన్నరాష్ట్రానికి నిర్ణయించిన వస్త్రముల దిగుమతికోటా చాలకుంటే, వివిధరాష్ట్రముల ప్రతినిధులసభలో విన్నవించుకొనియు, పమ్మెల్ల మూలమున కొట్లాటల మూలమున బొంబాయినుండి సరకు రాలేదనియు చెప్పిరి.

నూలువర్తకుల నిరసనము

చన్నరాష్ట్ర మాలవర్తకుల సంఘం కూడ అధ్యక్షులు సర్ అలగప్ప చెట్టిగారి అధ్యక్షతను సమావేశమయి, ధర్మవీరుగారికి ప్రణాళికను దాఖలుచేసిరి. అందు మదరాసు ప్రభుత్వంవారి విధానమును తీవ్రంగా నిరసించి ఉన్నమిల్లులలో మూడు బదిలీలపై పనిచేయించి ఉత్పత్తి ఎక్కువ చేయింపవలెనని.

బొంబాయివారి అభిప్రాయం

బొంబాయి, అక్టోబరు 7: మద్రాసు ప్రభుత్వమువారు చేనూలుతో చేసేత వస్త్రాలమీద ఆధారపడ దలచుకొని బట్టల మిల్లులకొత్తవాటిని పెట్టేటందుకు ప్రోత్సాహము ఇవ్వదలచుకోలేదనే వర్తమానాన్ని బొంబాయి వస్త్ర వాణిజ్యాధికులు అతి శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. ఈ సందర్భములో వస్త్ర వాణిజ్యాధికి ముఖ్యాధికారి శ్రీ ఎక్టరీ శాసూన్ ఈ విధముగా చెప్పినాడు. "వడుకు నూలుతో చేసేతతో తయారుచేసే వస్త్రము ధర మిల్లునూలుతో తయారయ్యే వస్త్రము ధర కన్నా చాలా ఎక్కువగా ఉంటుంది. ధర ఎక్కువయినప్పటికిన్నీ కాయకష్టముచేసే నూలు వడికే వారి కూలి తక్కువగానే ఉంటుంది. అందువల్ల నూలు వడకడము గిట్టుబాటు అయ్యేట్టు చేయవలెను. దానికి విదయినా యోగ్యమయిన రాట్నము కనిపెట్టవలెను. ఆ మధ్య కలకత్తావారు ఒకరు ఒకానొక రాట్నాన్ని తయారు చేసినారు. ఆ రాట్నాన్ని మనుష్యులూ తిప్పవచ్చును. విద్యుత్ బలముతోనూ పని చేయించవచ్చును. దానిని గృహ పరిశ్రమల పథకములో వినియోగించవచ్చును. ఆ రాట్నాన్ని చైనాకు పంపించినట్లున్నూ చైనావారు దానిని చాలా మెచ్చుకొన్నట్లున్నూ విన్నాను. మద్రాసు పద్ధతిని ఇతర రాష్ట్రాలవారు అనుసరిస్తారని నాకు తోచడము లేదు."

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 7:

న్యూయార్కుదూది: అక్టోబరు 38 78/38.72 నవంబరు 38 63/38 68 డిసంబరు 38.58/38.49 జనవరి 38.42/38.42 మార్చి 38.25/38 19 మే 37.86/37.86 జూలై 37.05/37.05 అక్టోబరు 33.55/33.55 డిశంబరు 33.17/33.17 జనవరి 33.07/33.07. మార్చి 32 70/32.70.

మిడ్లింగ్ హోజరు	39.58
మార్చి (గరిష్ఠధర)	38.40
(కనిష్ఠధర)	38.11

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	38.19
నేటి ముగింపు వెల	38.25

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 8

వేరుసెనగ: (531 నం 1-కి ఎక్స్ కోస్టా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్ (నేల్స్ టాక్సుతో సహా) పప్పు మదరాసు ఆఫీసు వెల, 91-0-0.

ఇంగ్లీషు కొండి (500 పౌనగలది.) 1-కి నెక్కురకం స్టాకులేదు ఎక్స్ వెల్లర్ (నేల్స్ టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" "బజారు" 240-0-0 245-0-0 పెంకాయనూనె 88 పౌనుగల డబ్బా 88-8-9 ఆముదం మిల్ డిలివరి ఎక్స్ వెల్లరు పర్ ఇంగ్లీకొండి 500 పౌనులుగలది 275-0-0 దక్కెర: ఉయ్యూరు "ప్యారీ" 52-6-7, మోతిహారీ హాట్సా 52-3-9.

బంగారు- వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1 కి ఎడ్వర్డుబొమ్మ వెల 67-12-0 పెట్లాబంగారు తులం 100-0-0 మూసబంగారు 98-12-0 సీసు వెండి తులము 100 కి (రెడి) 170-8-0 తులం వెండి 1 కి 1-12-0.

మదరాసు రేడియో

అక్టోబరు 10 గురువారము

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 7-30 వసంతకోకిలం 8 కార్డులు. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టాకీకి కార్డులు. 8-30 యం. మణ్మాగసుందరం మ॥ 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 కార్డులు. 2-15 హైస్కూళ్లకై ఆంగ్లమున ప్రసారం. 2-45 వసుంధర 8 కార్డులు. సా॥ 4-30 యస్. పి. చంద్రవదన 5-30 పేరి సుబ్బరావు (ఫిడేలు) 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 ఎ. శారద 7-0 జంత్ర సమ్మేళనం. 7-15 కార్డులు. రా॥ 7-45 ఆర్ కే. రామనాథన్ 8-15 టి. బృందా (వీణ) 8-30 ఆర్. కే. రామనాథన్ 9-0 ఆంగ్లమున వార్తలు. 9-40 ఇండియన్ తియేటర్ ఆర్కెస్ట్రా 10-0 కార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులో వార్తలు సా॥ 6-30 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-30 అస్సాదు పుట్టివుంటి భారతి సాహిత్యకరణశీల (తెలుగు ప్రసంగం)



అన్ని అంగళ్లలో

సూక్ష్మమైన సువాసనగల వాస్‌లైన్ బ్లూసీల్ పోమేడ్ వెంట్రుకలను భద్రపరచి, ఆరోగ్యముతో తళతళ మెరయునట్లు చేయును. ప్రతిదినము కొంచెమువాడుము

ఆలస్యమైనదా?

అన్నివిధములైన ఋతుబాధలకు దేవీమాత్రలు సమ్మకముగా పనిచేయును.



మంచి అనుభవము మీద తయారు చేసినవి. నిరపాయమైనవి. అమోఘమైన గుణము కలవి.

వెల రూ 6/- ప్రత్యేకము రూ 7-8-0. ప్యాకింగు, పోస్టేజి వేరు. స్టాకిస్టులు, ఏజెంట్లు కావలెను.

సీను అండ్ కో,
325, మింట్ వీధి, మద్రాసు.
మద్రాసు రాష్ట్రానికి సోల్ ఏజెంట్లు:
మెసర్సు: సి. హెచ్. నాథన్ & కో., 1/41, అయ్యప్పచెట్టివీధి, మద్రాసు. 1.

GOVERNMENT OF INDIA

DISPOSALS

TEXTILE, CLOTHING, TENTAGE, LEATHER, PARACHUTES AND ANCILLARY EQUIPMENT

(SECTION TX OF 2nd CATALOGUE)

Following types of stores are available for sale :

Clothing (serviceable made-up garments): Cotton and Woollen outer and inner; Hosiery and knitted wear; Gloves and Mittens; Headwear; Apparel accessories; Proofed Clothing, antigas and rubberised; etc.

Textile Materials of cotton, wool and silk: Cotton waste yarn and thread; Cotton broad and narrow woven; Cotton knit; Woollen waste yarn and thread; Woollen broad and narrow woven; Woollen knit; Woollen felt; Silk waste yarn and thread; Narrow and broad woven silk; etc.

Textile Materials and manufacture of jute, sisal, ramie, coir, and other fibres: Woven fabrics; Manufactured gunny bags and sandbags; Proofed fabrics; etc.

Cordage and Twine: Cotton, Silk and Jute cordage and twine; etc.

Garniture: Metal and non-metal buttons and badges; Braids; buckles and slides; etc.

Heavy Textile articles: Woollen and cotton carpets and rugs; Fibre; Floor coverings (Mattings); Household linen; Blankets; Web equipment; etc.

Footwear: Boots and shoes; Chaplies and slippers; Gym. shoes; Galoshes; Rubber footwear; cutstocks including soles, heels, tip fillings, etc.; Grindery items including nails, heels and toe tips; etc.

Harness, saddlery and leather equipment: Harness and saddlery (horse, mule and other types) and accessories; etc.

Other leather goods: Belting.

Leather: Buff and cow leather; Sheepskins; Goatskins; Vegetable Tanning materials; etc.

Tentage and connected stores: Tent and tent components; Tent pins and poles; etc.

Parachutes and fittings: Man-dropping, equipment-dropping and supply-dropping equipment; parachutes; parachute fittings; etc.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section TX of the Second Catalogue which is available at Rs. 2 from the addresses given below:

A. Regional Commissioners, Directorate General of Disposals at

Bombay
Mercantile Chambers, Graham Road, Ballard Estate.
Calcutta
6, Esplanade East.
Lahore
G. P. O. Square, The Mall.
Cawnpore
15/159, Civil Lines.

B. Dy. Regional Commissioners, Directorate General of Disposals at

Karachi
Variawa Building, McLeod Road.
Madras
United India Life Building, Esplanade

C. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order.

NOTE: Watch for further announcement regarding Section TX of Third Catalogue which will contain a further list of stores available for disposal.

ISSUED BY
THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES AND SUPPLIES, NEW DELHI

AC 118

ఆరోగ్యము బలము యిచ్చు **పటేలు బిస్కత్తును**

వుపయోగించుడు.

చేతితో తాకబడక, మెషినరీతో శాస్త్రీయముగా తయారుచేయబడినది.



పటేలు బిస్కత్తు ఫ్యాక్టరీ, వేపేరి, మద్రాసు

SUNSHINE
గ్లోబు
సన్‌షైన్ గ్లోబు బల్బులు బాగుగా వెలుగును.

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్. బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోర.
[illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G. T. Mad as.